ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మంచిర్యాల
జిల్లా వార్తలు
5
ఆదివారం 18 ఆగస్టు 2024



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

శ్రీరాంపూర్, ఆగస్టు 17: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎస్ఐ సంతోష్ అన్నారు. ట్రస్మా ఆధ్వర్యంలో శనివారం ఉదయం శ్రీరాంపూర్‌లోని ఎయిమ్స్ పాఠశాలలో మొక్కలు పంపిణీ చేశారు. మొక్కలు నాటి సంరక్షిస్తే భవిష్యత్తులో పర్యావరణం బాగుంటుందని పేర్కొన్నారు. ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెత్తుల రాజేంద్రపాణి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేగళ్ల ఉపేందర్, నస్పూర్ మండల అధ్యక్షుడు రామకృష్ణ, కార్యదర్శి ఊట్ల సత్యనారాయణ, కోశాధికారి అంబాల రాజ్‌కుమార్, ఎయిమ్స్ పాఠశాల డైరెక్టర్లు రమణారెడ్డి, రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూ కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న మాదిగ హక్కుల దండోరా నాయకులు, బాధితులు

బెల్లంపల్లి, ఆగస్టు 17: పట్టణంలోని ఇంద్రానగర్‌లో సర్వే నెంబరు 170 పీపీ 1994లో మున్సిపాలిటీ కార్మికులకు ఇచ్చిన 5 ఎకరాల భూమిని కబ్జా చేశారని వారిపై చర్యలు తీసుకోవాలని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు, మాజీ కౌన్సిలర్ పూర్ణిమ అన్నారు. శనివారం బాధితులతో కలిసి మాట్లాడారు. కార్మికులకు భూమి కేటాయించగా ఇండ్లు నిర్మించుకోలేదన్నారు. ఇదే అదునుగా భావించి కొందరు భూకబ్జాదారులు ఆక్రమించి లక్షల రూపాయలకు విక్రయాలు చేస్తున్నారన్నారు. ప్రస్తుత పాలకవర్గం, ఉన్నతాధికారులు స్పందించి భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

సీపీఐ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ



విరాళాలు సేకరిస్తున్న సీపీఐ నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 17: కేరళ వరద బాధితులను ఆదుకోవడానికి మంచిర్యాల పట్టణంలో శనివారం సీపీఐ నాయకులు వ్యాపారులు, ప్రజల నుంచి విరాళాలు సేకరించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ కేరళ వరద బాధితులను ఆదుకోవడానికి ప్రతీ ఒక్కరు సహాయం చేయాలన్నారు. కేరళలో వరదల వల్ల చాలా కుటుంబాలు నిరాశ్రయులయ్యారని తెలిపారు. సీపీఐ రాష్ట్ర సమితి ద్వారా నేరుగా బాధితులకు గృహ అవసరాలు అందించేందుకు విరాళాలను ఉపయోగిస్తామన్నారు. కార్యవర్గ సభ్యులు మేకల దాసు, ఖలీందర్‌అలీఖాన్, జోగుల మల్లయ్య, మల్లేష్, దుర్గరాజు,మహేందర్‌రెడ్డి, అఫ్రోజ్‌ఖాన్, రాజమొగిలి, అభిరామ్, సిద్ధార్థ, యాదగిరి, సుమేందర్, రవికుమార్ పాల్గొన్నారు.

కేటీఆర్ మహిళలకు క్షమాపణ చెప్పాలి



మందమర్రిలో రాస్తారోకో చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మందమర్రి టౌన్, ఆగస్టు 17: ఎమ్మెల్యే కేటీఆర్ మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని జాతీయ రహదారిపై శనివారం రాస్తారోకో నిర్వహించారు. అంతకు ముందు కేటీఆర్ దిష్టిబొమ్మతో ర్యాలీ నిర్వహించి దహనం చేశారు. నాయకులు పుల్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణంపై మొదటి నుంచి బీఆర్ఎస్ పార్టీ అవహేళన చేస్తుందన్నారు. మహిళలపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలన్నారు. నాయకులు నెర్వెట్ల శ్రీనివాస్, ఎండీ పాషా, ఇసాక్, జావెద్‌ఖాన్, మహిళా నాయకురాళ్లు రజని, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్: పట్టణంలోని రాజీవ్‌చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మాజీ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కళ, మహిళా నాయకురాలు నాగుల శారదలు మాట్లాడుతూ పదేండ్లబీఆర్ఎస్ పాలనలో మహిళలకు సముచిత స్థానం, గౌరవం ఇవ్వలేదన్నారు. పల్లె రాజు, రఘునాథ్‌రెడ్డి, గోపతి రాజయ్య, శ్రీనివాస్, సాగర్‌రెడ్డి, యాకూబ్ అలీ, పొలం సత్యం, పాల్గొన్నారు.

పాఠశాలలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

చెన్నూరు, ఆగస్టు 17: చెన్నూరు ఎస్సీ గురుకుల, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలను శనివారం మున్సిపల్ కమిషనర్ గంగాధర్ పరిశీలించారు. వంట గదులను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యమైన కూరగాయలతో భోజనం తయారు చేయాలని సూచించారు. ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, వార్డు ఆఫీసర్ శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

మూడో విడత రుణమాఫీకి నగదు జమ



- మూడో విడుతల్లో 53 వేల మంది ఎంపిక
- మొత్తంగా రూ. 465 కోట్ల పైచిలుకు అందజేత
- మాఫీ కాని రైతులకు మరో అవకాశం

మంచిర్యాల, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): రెండు లక్షల లోపు బ్యాంకు రుణాలున్న రైతులకు ఏక మొత్తంలో మాఫీ చేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం మాటను నిలబెట్టుకుంది. మూడు విడుతల్లో రూ. 2 లక్షల లోపు రుణం ఉన్న రైతుల ఖాతాల్లో నగదు జమచేసింది. ఎన్నికల హామీ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ రైతులకు రూ. 2లక్షల లోపు రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించింది. ఇందులో భాగంగా 2018 డిసెంబరు 12 నుంచి 2023 డిసెంబరు 9వ తేదీ మధ్య కాలంలో తీసుకున్న రుణాలు మాఫీకి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడింది. ఆగస్టు 15వ తేదీలోపు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని ప్రకటించగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేసింది. ఏదైనా కారణం చేత అర్హత ఉండి రుణ మాఫీ జరగని రైతులకు ప్రభుత్వం పరిశీలన జరిపి తిరిగి రుణమాఫీ చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. అలాగే రూ.2 లక్షల పైబడి రుణం ఉన్నవారికీ మాఫీ చేయనున్నట్లు కూడా కాంగ్రెస్ సర్కారు ప్రకటించింది.

జిల్లాలో 53వేల పైచిలుకు రైతులకు లబ్ధి

ప్రభుత్వ నిర్ణయం మేరకు రుణమాఫీ పథకానికి జిల్లాలో 53వేల పై చిలుకు మంది రైతులు అర్హత కలిగి ఉన్నట్లు బ్యాంకర్ల సమాచారం మేరకు ప్రభుత్వం గుర్తించింది. జిల్లా వ్యాప్తంగా లక్షా 57వేల మంది రైతులు ఉండగా వివిధ రకాల పంటలు 3.42 లక్షల ఎకరాల్లో సాగవుతున్నాయి. జిల్లాలో ఉన్న రైతుల్లో 25వేల మంది కౌలు రైతులు కూడా ఉన్నారు. ఐదెకరాల పైబడి ఉన్న రైతులకు మాత్రమే బ్యాంకర్లు రూ. 2 లక్షల వరకు రుణం మంజూరు చేస్తున్నారు. వానాకాలం సీజన్ నుంచి రూ. 2 లక్షల వరకు పంట రుణం తీసుకున్న వారిలో 94వేల మంది వరకు ఉన్నట్లు బ్యాంకర్లు ప్రాథమికంగా గుర్తించగా మూడు విడుతల్లో ఇప్పటి వరకు 53 వేల పై చిలుకు మందికి రుణమాఫీ చేసింది. యేటా తీసుకున్న రుణాలను రెన్యూవల్ చేసుకుంటూ కొత్త రుణాలు పొందినట్లు బ్యాంకర్లు రికార్డుల్లో నమోదు చేస్తున్నారు. జిల్లాలో యేటా వానాకాలం, యాసంగి పంట రుణాల కింద రూ. 1600 కోట్ల వరకు బ్యాంకులు ఇస్తున్నాయి.

మూడు విడుతల్లో 53వేల మందికి లబ్ధి

ప్రభుత్వ నిర్ణయం మేరకు మొత్తం మూడు విడుతల్లో జిల్లాలోని 53,442 మందికి రుణ మాఫీ కింద రూ. 465 కోట్ల 17 లక్షల 59వేల 201ను బ్యాంకుల్లో జమచేసింది. మూడో విడుతలో జిల్లా వ్యాప్తంగా 10,611 మంది రైతులను ఎంపిక చేశారు. వీరికి రూ. 175 కోట్ల 43 లక్షల 83 వేల 912ను బ్యాంకుల రుణ ఖాతాల్లో జమ చేశారు. అలాగే రెండో విడుతలో జిల్లాలో 14,104 మంది రైతులను ఎంపిక చేయగా, వీరికి గత నెల 30న మొత్తం రూ. 138 కోట్ల 46 లక్షల 56వేల 254ను ప్రభుత్వం బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. ఇదిలా ఉండగా మొదటి విడత రుణమాఫీని ప్రభుత్వం జూలై 18న రైతు ఖాతాల్లో జమ చేయగా, మొత్తం 28,727 మందికి రూ. 151 కోట్ల 27 లక్షల 19వేల 35ను చెల్లించింది. మొదటి, రెండు విడుతల్లో వివిధ కారణాల చేత రుణమాఫీ జరగని సుమారు 350 మంది అర్హతగల రైతులను అధికారులు గుర్తించారు. వీరికి దాదాపు రూ.కోటి యాభై లక్షల వరకు బ్యాంకు ఖాతాల్లో జమ చేయాల్సి ఉంది.

అప్పు మొత్తం తీరిపోయింది...పుప్పాల నారాయణ, నెన్నెల



పంట పెట్టుబడి కోసం బ్యాంకులో తీసుకున్న అప్పు మొత్తం తీరిపోవడం సంతోషంగా ఉంది. మాఫీ డబ్బులు రూ. 1,99,122లు నా ఖాతాలో జమ అయ్యాయి. రైతుల కష్టం తెలిసిన సీఎం రేవంత్‌రెడ్డి ఏక కాలంలో రూ. 2 లక్షల పంట రుణం మాఫీ చేయడంతో రైతాంగానికి అప్పుల బాధ తీరినట్లయింది. గతంలో విడతల వారీగా మాఫీ చేయడంతో వడ్డీ మాత్రమే తీరి, అసలు అలాగే ఉండేది. ఇప్పుడు మొత్తం రుణ విముక్తి అయింది.

అర్హులందరికీ రుణమాఫీ చేయాలని ధర్నా



నెన్నెల టీ జంక్షన్ వద్ద బైఠాయించిన రైతులు, బీఆర్ఎస్ నాయకులు

నెన్నెల, ఆగస్టు 17: పంట రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నెన్నెలలో శనివారం రైతులు ధర్నాకు దిగారు. ప్రభుత్వం మూడు విడతల్లో రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేసినప్పటికీ అర్హులైన తమకు రుణమాఫీ కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని టీ జంక్షన్ వద్ద బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రుణమాఫీపై బ్యాంకర్లు, అధికారులు సరైన సమాధానం చెప్పడం లేదని రైతులు మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతులందరికి రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కుంటి సాకులతో జాబితాల్లోని రైతుల పేర్లను తొలగిస్తున్నారన్నారు. అన్ని సక్రమంగా ఉండి కూడా చాలా మంది రైతులకు డబ్బులు జమ కాలేదన్నారు. బేషరతుగా పంట రుణాలు మాఫీ చేయాలన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంజాల సాగర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ మేకల మల్లేష్, నాయకులు సింగతి రామ్‌చందర్, ఎండీ ఇబ్రహీం, ప్రతాప్‌రెడ్డి, అశోక్‌గౌడ్, చీర్ల మొండన్న, గొర్లపల్లి బాపు, కోట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రైతు ఆత్మహత్యాయత్నం

జన్నారం: రుణమాఫీ కాలేదని రైతు ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన కవ్వాల పాత గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట శనివారం చోటుచేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.2 లక్షల రుణమాఫీ జాబితాలో జక్కుల లచ్చన్న పేరు లేకపోవడంతో పంచాయతీ కార్యాలయం ఎదుట లచ్చన్నతోపాటు సుమారు 20 మంది రైతులు నిరసన తెలిపారు. రైతు చేతిలో ఉన్న పురుగుల మందు డబ్బాను లాక్కున్న లచ్చన్న తాగేందుకు యత్నించాడు. దీంతో అక్కడున్న రైతులు డబ్బాను లాక్కున్నారు. లచ్చన్న మాట్లాడుతూ ఇప్పటికే అప్పుల పాలయ్యానని, ప్రభుత్వం ప్రకటించిన రూ.2 లక్షల రుణమాఫీ కాలేదని వాపోయాడు. ఏఈవో అక్రమ్‌ను సంప్రదించగా లచ్చన్నకు రూ.2,63,309 రుణం తీసుకున్నాడని, ప్రభుత్వం రూ.2 లక్షల లోపు ఉన్న వారికి రుణ మాఫీ ప్రకటించిందని అందుకే అతనికి రుణమాఫీ కాలేదని తెలిపారు.



జన్నారంలో నిరసన తెలుపుతున్న రైతులు

రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసిన ప్రభుత్వం



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 17: రుణమాఫీ పేరుతో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎనగందుల కృష్ణమూర్తి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదన్నారు. దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తెల్లరేషన్ కార్డులు, మహిళలకు రూ.2500 ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. అబద్దాలు చెబుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కాలం వెళ్లదీస్తోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు వెంకటరమణరావు, మోటపలుకుల తిరుపతి, మల్లేష్, వెంకటేశ్వర్లు,ప్రభాకర్, రవీందర్,దేవేందర్, రమేష్, శ్రీనివాస్, రాజనర్సు, మల్లేష్, సతీష్ పాల్గొన్నారు.

టైగర్ జోన్‌లో అనుమతులు ఇవ్వాలి

జన్నారం, ఆగస్టు 17: కవ్వాల టైగర్ జోన్ వాహనాలకు అనుమతులు ఇచ్చి ఆయా మండలాల అభివృద్ధికి తోడ్పడాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు కోరారు. శనివారం రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, శిశు సంక్షేమ మంత్రి సీతక్క హైద్రాబాద్ నుంచి జూమ్ మీటింగ్‌లో ఖానాపూర్ ఎమ్మెల్యే సమస్యలను వివరించినట్లు తెలిపారు. పోడు సాగు దారులకు పట్టాలు ఇవ్వాలని, కవ్వాల టైగర్ జోన్ పరిధిలోని మండలాలకు భారీ వాహనాల రాకపోకల నిషేధాన్ని తొలగించాలని విన్నవించారు. నిర్మల్, మంచిర్యాల, ఉట్నూరు నుంచి వచ్చే వాహనాలకు ఆంక్షలు తొలగించి ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అనుమతులు ఇవ్వాలని కోరారు.

స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 17: ఓటరు జాబితా రూపొందించడంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం హైద్రాబాద్ నుంచి ఓటరు జాబితాపై ఇంటింటా సర్వే నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల అధికారులు, కలెక్టర్, అదనపు కలెక్టర్‌తో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ నెల 20 నుంచి 28 వరకు ప్రీరివిజన్ యాక్టివిటీస్, 29 నుంచి రివిజన్ యాక్టివిటీస్ నిర్వహించాలని, మొదటి 30 రోజుల్లో ఇంటింటి సర్వే నిర్వహించి 18 సంవత్సరాలు నిండిన వారిని జాబితాలో నమోదు చేయడంతోపాటు కుటుంబానికి చెందిన వారందరు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బీఎల్‌వో యాప్ ద్వారా సర్వే చేసి వివరాలను పరిశీలించి శిక్షణ అందించాలన్నారు. సెప్టెంబరు 15లోగా ఇంటింటి సర్వే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ కుమార్‌దీపక్ మాట్లాడుతూ బీఎల్‌వో యాప్‌లో వివరాల నమోదుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాములు, హరికృష్ణ, చంద్రకళ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మందమర్రిరూరల్, ఆగస్టు 17: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు పేర్కొన్నారు. శనివారం అందుగులపేట ప్రాథమిక హెల్త్ సెంటర్, అంగన్‌వాడీ కేంద్రాన్ని, గ్రామపంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పీహెచ్‌సీకి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను సక్రమంగా తెరవాలని, పౌష్టికాహారం అందించాలన్నారు. డ్రైడే కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. కార్యదర్శి వీరేందర్, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది ఉన్నారు.

మొక్కల పంపిణీ

ఏసీసీ, ఆగస్టు 17: మంచిర్యాల పట్టణంలోని 8వ వార్డులో స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా శనివారం మాజీ మున్సిపల్ చైర్మన్, వార్డు కౌన్సిలర్ పెంట రాజయ్య ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు.

హత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

- పాల్గొన్న ఐఎంఏ, ప్రభుత్వ వైద్యులు, నర్సింగ్ విద్యార్థులు
- ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో నిలిచిన ఓపీ సేవలు



మంచిర్యాలలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది



లక్షెట్టిపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు



నెన్నెలలో నిరసన వ్యక్తం చేస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది

మంచిర్యాల అర్బన్/కలెక్టరేట్, ఆగస్టు 17: కల్‌కత్తాలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థిని హత్యాచారాన్ని ఖండిస్తూ శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన వైద్య సేవల బంద్ విజయవంతమైంది. అన్ని ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించి బంద్‌లో స్వచ్ఛందంగా పాల్గొన్నాయి. జీజీహెచ్ (ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి) ఎదుట వైద్యులు ప్లకార్డులు పట్టుకొని బాధిత మహిళ కుటుంబానికి న్యాయం చేయాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిందితుడిని కఠినంగా శిక్షించాలంటూ నినాదాలు చేశారు. ఐబీ చౌరస్తా నుంచి బెల్లంపల్లి చౌరస్తా వరకు నిర్వహించిన ర్యాలీలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) సభ్యులు, ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు, నర్సింగ్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. బంద్ కారణంగా ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేటు ఆసుపత్రుల్లో ఓపీ సేవలు నిలిచిపోయాయి. దీంతో ఎప్పుడు రద్దీగా ఉండే జీజీహెచ్‌లోని ఓపీ వార్డులన్నీ నిర్మానుష్యంగా మారాయి. కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ పి.రమణ, ప్రధాన కార్యదర్శి కెవిఎల్ఎస్.మూర్తి, కోశాధికారి కెఎంఎస్.శ్రీనివాస్, వైద్యులు అబ్బూరి శ్రీనివాస్, రఘునందన్, శ్రీదేవి, శరత్‌బాబు, అన్నపూర్ణ,లక్ష్మీనారాయణ, కీర్తి, యెగ్గెన శ్రీనివాస్, రాంబాబు, అగుమంచి రాణి, నవీన్, సుమన్‌కుమార్, శ్రీధర్‌బాబు, రవీంద్రప్రసాద్, త్రినాదరావు, శ్రీలత, నారాయణ, సోల్మన్‌రాజు, చంద్ర, సమత, రాజేదర్, రాధిక, సురేష్‌కుమార్,సంతోష్, ప్రవీణ్, పాల్గొన్నారు.

న్యాయం చేయకుంటే అత్యవసర సేవలు నిలిపివేస్తాం

బాధిత కుటుంబానికి న్యాయం చేయకుంటే అత్యవసర సేవలు నిలివేస్తామని ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ పి.రమణ పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిందితుడిని కఠినంగా శిక్షించాలన్నారు.

నిందితుడిని శిక్షించాలి

మెడికల్ విద్యార్థినిపై అఘాయిత్యానికి పాల్పడి హతమార్చిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ హరిశ్చంద్రారెడ్డి అన్నారు. మహిళల భద్రత కోసం చట్టాలను మరింత పటిష్టం చేయాలని, బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలన్నారు.

లక్షెట్టిపేటరూరల్: కలకత్తాలో వైద్యురాలిపై హత్యాచారానికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆకుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. హత్యాచారం సంఘటనను నిరసిస్తూ పట్టణంలో వైద్యులు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి ప్రభుత్వ వైద్యులు సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఘటనకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వైద్యులు పవిత్ర, సలీం, శ్రావణ్‌గౌడ్, సుదర్శన్, అజయ్, ప్రమోద్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లి: వైద్య విద్యార్థిపై హత్యాచార ఘటనను నిరసిస్తూ దండేపల్లి, తాళ్ళపేటలో వైద్యాధికారులు, సిబ్బంది నల్లబ్యాడ్జిలు ధరించి, ప్లకార్డులతో నిరసన ర్యాలీ చేపట్టారు. వైద్యులు డాక్టర్ సతీష్, కాంత్రిలు మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.

చెన్నూరు: కలకత్తాలో వైద్యురాలిపై జరిగిన అమానుష ఘటనకు సంఘీభావంగా రైసింగ్ సన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు కొవ్వొత్తులతో పాఠశాల నుంచి అంబేద్కర్ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. హత్యాచారం చేసిన నిందితున్ని ఉరి తీయాలని నినాదాలు చేశారు. కరస్పాండెంట్ ఖాజాఖంరొద్దీన్, ప్రధానోపాధ్యాయుడు రవికిరణ్, రాజేష్, రఘు, రాజశేఖర్, సంతోష్, అన్వర్, సునీత పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: కలకత్తాలో వైద్య విద్యార్థిని హత్యాచారం నిందితులను ఉరి తీయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు గుడికందుల తిరుపతి శనివారం తహసీల్దార్ సతీష్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు.

నెన్నెల: కలకత్తాలోని వైద్య విద్యార్థినిపై హత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని పీహెచ్‌సీ మహిళా సిబ్బంది డిమాండ్ చేశారు. పీహెచ్‌సీ ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలతో మహిళా సిబ్బంది భయం భయంగా డ్యూటీ చేసే పరిస్థితులు వచ్చాయన్నారు.

వైద్య విద్యార్థినిపై హత్యాచారం దారుణం

మందమర్రి టౌన్: కోల్‌కతాలో వైద్య విద్యార్థినిపై హత్యాచారం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని, ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చట్టాలు తేవాలని పెద్దపల్లి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు సంజయ్ కుమార్ తెలిపారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిర్భయ లాంటి చట్టాలు వచ్చిన ఇలాంటి సంఘటనలు జరగడం శోచనీయమన్నారు. నాయకులు సంపత్, తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

ఏసీసీ, ఆగస్టు 17: కలకత్తాలో ట్రైనీ వైద్యురాలిపై హత్యాచారం చేసిన దుండగులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని టీఎన్‌జీవో నాయకులు అన్నారు. బెల్లంపల్లి చౌరస్తాలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. రామ్మోహన్, పొన్న మల్లయ్య, బాపురావు, సతీష్‌కుమార్, రాణి, గోపాల్, పాల్గొన్నారు.

మంచిర్యాల అర్బన్: వైద్య సేవల బంద్‌కు మద్దతుగా మాతా శిశు ఆసుపత్రి ఆవరణలో లయన్స్‌క్లబ్ సభ్యులు నిరసన తెలిపారు. ఎంసీహెచ్ వైద్యురాలు ప్రియదర్శిని, నర్సింగ్ సూపరింటెండెంట్ ఉమామహేశ్వరి, లయన్స్ అధ్యక్షుడు, కార్యదర్శి చంద్రమౌళి, ప్రోగ్రాం చైర్‌పర్సన్ వి.మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

కల్‌కత్తాలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థిని హత్యాచారాన్ని ఖండిస్తూ జిల్లా కేంద్రంలో ఆర్ఎంపీ, పీఎంపీలు నిరసన తెలిపారు. అధ్యక్షుడు ఐలయ్య, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, రాంచంద్రయ్య, సహాయ కార్యదర్శి సత్యం, సభ్యులు సురేష్, బింగి సుధాకర్, తిరుపతి, స్వామి పాల్గొన్నారు.

ఏవోగా మిలింద్‌కుమార్ బాధ్యతల స్వీకరణ

ఆసిఫాబాద్, ఆగస్టు 17: ఆసిఫాబాద్ వ్యవసాయాధికారిగా జాడి మిలింద్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఏవో ఖాదర్‌హుస్సేన్ జమ్మికుంటకు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో వాంకిడి ఏవోగా విధులు నిర్వహిస్తున్న మిలింద్‌కుమార్ ఆసిఫాబాద్‌కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటల సాగులో రైతులు అధికారుల సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని కోరారు.

అనుబంధానికి ప్రతీక రాఖీ

ఆసిఫాబాద్, ఆగస్టు 17: అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ అని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జరగనున్న రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని ముందస్తుగా చిన్నారులు కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ చాంబర్‌లో కలెక్టర్ వెంకటేష్ దోత్రేతో పాటు అదనపు కలెక్టర్ దీపక్ తివారిలకు రాఖీలు కట్టారు. జిల్లా ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీడబ్ల్యూవో భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థులు రాఖీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రణయ్‌తో పాటు విద్యార్థులకు రాఖీలు కట్టారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

లింగాపూర్ ఆగస్టు 17: పురుగుల మందు తాగిన మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చేందిన రాథోడ్ కిషన్(44) అనే వ్యక్తి కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. మద్యం తాగి కుటుంబ సభ్యులతో గొడవ పడేవాడు. మద్యం మైకంలో ఇంట్లో గురువారం పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు జైనూర్‌కు తరలించారు. వైద్యుల సూచన మేరకు ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. రాథోడ్ కిషన్ భార్య సురేఖ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

● సంక్షిప్తం..

వేమనపల్లి: జిల్లెడ గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో శనివారం ఊరకుక్కల దాడిలో చుక్కల దుప్పి మృతిచెందింది.

కాసిపేట: వర్షంతోపాటు పిడుగు పడడంతో ధర్మారావు పేటకు చెందిన పశువుల కాపరి ఉడుతల మల్లేష్‌కు గాయాలయ్యాయి.

జన్నారం: ప్రజాతంత్ర స్టాఫ్ రిపోర్టర్ అని చెప్పి జన్నారంకు చెందిన జయరాణి ఇంగ్లీష్ మీడియం హెడ్ మాస్టర్‌కు ఫోన్ చేసి రూ. 5 వేలు డిమాండ్ చేసిన నకిలీ విలేకరి రత్నం తిరుపతిని శనివారం అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ రాజవర్ధన్ తెలిపారు.

బెల్లంపల్లి: బెల్లంపల్లి రైల్వేస్టేషన్ ఎదుట గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు పొన్నాల వెంకటేష్, కుంటాల రవీందర్‌లను అరెస్టు చేసినట్లు టూటౌన్ సబ్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ తెలిపారు.

మంచిర్యాల అర్బన్: జిల్లా కేంద్రంలోని వడ్డెర కాలనీకి చెందిన గుంట సాయి తేజ (24), ముప్పు దుర్గయ్య (40)లు మద్యం మత్తులో శనివారం వైన్ షాపు ఎదుట పరస్పరం దాడికి పాల్పడ్డారు.

ఏసీసీ: పీఆర్‌టీయూటీఎస్ మండల కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇన్నారెడ్డి, శంకర్‌ల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వల్లభ వెంకటేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శిగా అంకతి వల్లేష్, అసోసియేట్ అధ్యక్షుడిగా చక్రపాణి, మహిళ ఉపాధ్యక్షురాలుగా సునీతదేవి, కార్యదర్శిగా శేఖర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

భీమిని: సమస్యల పరిష్కారానికి పిఆర్‌టీయూ టీఎస్ కృషి చేస్తుందని జిల్లా అధ్యక్షుడు తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి అన్నారు.

దండేపల్లి: దండేపల్లి మండల అధ్యక్షుడిగా రావనవేని రవి, ప్రధాన కార్యదర్శిగా మల్యాల మల్లేష్, అసోసియేట్ అధ్యక్షులుగా యాగండ్ల గంగన్న, మహిళ ఉపాధ్యక్షురాలుగా టి.రజిని, కార్యదర్శిగా రామరాజు, మహిళ కార్యదర్శిగా సిహెచ్ జయప్రదలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న మంచిర్యాల డీసీపీ భాస్కర్

కోటపల్లి, ఆగస్టు 17: మత్తు పదార్థాలకు అలవాటుపడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని మంచిర్యాల డీసీపీ భాస్కర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు, యువతకు యాంటీ డ్రగ్‌పై అవగాహన సమావేశం నిర్వహించారు. గంజాయిని విద్యార్థులకు అలవాటు చేసే తీరు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై డీసీపీ అవగాహన కల్పించారు. ప్రజలను విద్యార్థులే ముందుండి చైతన్యపర్చాలన్నారు. డ్రగ్స్‌కు అలవాటు పడితే మనస్సు మన ఆధీనంలో ఉండదన్నారు. అలాంటి వారికి కౌన్సెలింగ్ ఇస్తామని, గంజాయిని అమ్మేవారిపై మాత్రమే చర్యలు తీసుకుంటామన్నారు. జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి, చెన్నూరు రూరల్ సీఐ సుధాకర్, కోటపల్లి, నీల్వాయి, ఎస్‌ఐలు రాజేందర్, శ్యాంపటేల్, ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం అశోక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలిసీ తెలియని వైద్యం చేయవద్దని డీసీపీ భాస్కర్ ఆర్‌ఎంపీ వైద్యులకు సూచించారు. యాంటీ డ్రగ్ అవగాహన సమావేశానికి వచ్చిన డీసీపీ అక్కడే మండల ఆర్‌ఎంపీ వైద్యులతో మాట్లాడారు. ప్రాథమిక చికిత్స వరకే చేయాలని, తెలిసీ తెలియని వైద్యం చేసి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. అలాగే మత్తు పదార్థాలు, డ్రగ్స్, గంజాయిపై పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

మందమర్రిరూరల్: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్‌ఐ రాజశేఖర్ పేర్కొన్నారు. అందుగులపేటలో ప్రజలకు మత్తు పదార్థాల నివారణపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. మాజీ సర్పంచు తిరుపతిరెడ్డి, హోంగార్డు రాజేష్, కాంగ్రెస్ నాయకులు జీవన్‌కుమార్, కార్యదర్శి వీరేందర్, తదితరులు పాల్గొన్నారు.

- పోలీసుల తనిఖీలు

శ్రీరాంపూర్: కమ్యూనిటీ కాంటాక్ట్‌లో భాగంగా శనివారం ఉదయం పోలీసులు శ్రీరాంపూర్ కాలనీ, కృష్ణకాలనీలో ఇంటింటా తనిఖీలు నిర్వహించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, నేరాలకు పాల్పడితే చట్టపరంగా శిక్షను అనుభవిస్తారని పేర్కొన్నారు. కొత్త వ్యక్తులు, నేరస్తులు షెల్టర్ తీసుకొని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల వాట్సప్ మెసేజ్‌లకు స్పందించవద్దన్నారు. బైక్‌లు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఎలాంటి సమస్య ఉన్నా పోలీసుల సహకారం తీసుకోవాలని కోరారు. అనంతరం సైబర్ నేరాలు, లైంగిక వేధింపులు, గంజాయి వినియోగం, షీ టీమ్, డయల్ 100 గురించి అవగాహన కల్పించారు. సరియైన పత్రాలు, నెంబర్ ప్లేట్లు లేని 30 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు సీజ్ చేశారు. ఎస్‌ఐ సంతోష్, సర్కిల్‌లోని ఎస్‌ఐలు, ఏఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

కారులో నుంచి రూ. 28 లక్షలు చోరీ


సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న డీసీపీ, ఏసీపీ

బెల్లంపల్లి, ఆగస్టు 17: బెల్లంపల్లి పట్టణంలోని బజార్ ఏరియాలో పార్కింగ్ చేసిన కారులో నుంచి రూ.28 లక్షలు దొంగలు ఎత్తుకెళ్లిన ఘటన శనివారం కలకలం రేపింది. వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో దేవయ్య తెలిపిన వివరాల ప్రకారం హైద్రాబాద్‌కు చెందిన తనిష్క్ ప్లైవుడ్ కంపెనీకి చెందిన సేల్స్‌బాయ్స్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లోని వ్యాపారుల నుంచి నెలకోసారి డబ్బులు వసూలు చేస్తారు. సేల్స్ బాయ్స్ లింగరాజు, బీరేందర్ శనివారం వివిధ ప్రాంతాల్లోని వ్యాపారుల నుంచి డబ్బులు వసూలు చేసుకుని బెల్లంపల్లి పట్టణానికి వచ్చారు. ఇక్కడి వ్యాపారుల వద్ద డబ్బుల వసూలు చేసుకున్నారు. డబ్బుల బ్యాగ్‌ను కారు సీటు కింద పెట్టారు. అనంతరం ఓ టిఫిన్ సెంటర్ ఎదుట కారును (టీఎస్13 ఈజీ8100) పార్కింగ్ చేసి టిఫిన్ చేయడానికి వెళ్లారు. సేల్స్‌బాయ్స్ టిఫిన్ చేస్తున్న సమయంలో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ముఖానికి హెల్మెట్, మరో వ్యక్తి ముఖం కనిపించకుండా ఖర్చీఫ్ కట్టుకుని బైక్‌పై వచ్చి కారు డోరు తీసి సీటు కింద ఉన్న డబ్బుల బ్యాగును ఎత్తుకెళ్లారు. టిఫిన్ చేసిన అనంతరం వారు వచ్చి చూడగా డబ్బుల బ్యాగ్ కనిపించలేదు. దీంతో వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి సీసీ కెమెరాలను పరిశీలించారు. డీసీపీ భాస్కర్ వివరాలు తెలుసుకున్నారు. పట్టణంలోని సీసీ కెమెరాలను పరిశీలించారు. పెద్ద మొత్తంలో డబ్బులు కారులో పెట్టుకుని లాక్ చేయకుండా టిఫిన్ చేయడానికి వెళ్లడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తనిష్క్ కంపెనీ యజమాని బిపిన్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు. దొంగలు పోలీస్ స్టేషన్‌ల ముందు నుంచి వెళ్లిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో నమోదయ్యాయి.

కలెక్టరేట్ ఎదుట ఆశ వర్కర్ల ధర్నా

నస్పూర్, ఆగస్టు 17: ఆశ వర్కర్లపై అధికారుల వేధింపులు అరికట్టాలని, వేధింపులకు పాల్పడిన సూపర్‌వైజర్‌ను సరెండర్ చేయాలని, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం కలెక్టరేట్ ఎదుట ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయు) ఆధ్వర్యంలో ధర్నా చేశారు. కార్యాలయంలోకి వెళ్లి డీఎంహెచ్‌ఓ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్‌కు అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి మాధవి, గంగామణి, సీఐటీయు జిల్లా కార్యదర్శి రంజిత్ కుమార్, శోభ, సరోజ, సుజాత, కవిత, పాల్గొన్నారు.

పాఠశాల పనులను త్వరగా పూర్తి చేయాలి

జైపూర్, ఆగస్టు 17: ప్రభుత్వ పాఠశాలలో చేపడుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో సత్యనారాయణ పేర్కొన్నారు.కుందారం ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులను పరిశీలించారు.

కారు ఢీకొని యువకుడి మృతి

బెల్లంపల్లి, ఆగస్టు 17: మున్సిపాలిటీ పరిధిలోని గంగారాంనగర్‌కు చెందిన కొమ్ము శివకుమార్(32) శనివారం జాతీయ రహదారి దాటుతుండగా కాగజ్‌నగర్ నుంచి మంచిర్యాల వైపు వెళ్తున్న కారు శివకుమార్‌ను బలంగా ఢీకొట్టింది. దీంతో ఆయన అక్కడికక్కడే మృతిచెందాడు. కారు నడుపుతున్న కాగజ్‌నగర్‌కు చెందిన దీపక్ అతివేగంగా నిర్లక్ష్యంగా నడపడంతోనే ప్రమాదం జరిగిందని, శివకుమార్ సోదరుడు కిష్టయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో దేవయ్య తెలిపారు.

రుణమాఫీతో వెలుగు చూసిన అక్రమాలు

- రైతులకు తెలియకుండానే లోన్లు - మరణించిన వారి పేరిట కూడా తీసుకున్న వైనం- న్యాయం చేయాలని బాధితుల రాస్తారోకో


సహకార సంఘంలో విచారణ చేపడుతున్న జిల్లా అధికారి రబ్బాని

రెబ్బెన, ఆగస్టు 17: రెబ్బెన మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘంలో అక్రమాలు వెలుగుచూశాయి. గత కొద్ది సంవత్సరాలుగా సహకార సంఘంలో రైతులకు తెలియకుండానే కార్యాలయ సిబ్బంది లోన్లు తీసుకుంటున్నట్లు బహిర్గతమైంది. అందులో మరణించిన వారి పేర్లు కూడా ఉండడం గమనార్హం. బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల వరకు రుణాలను మాఫీ చేసింది. కాగా కొందరు రైతులు రూ.2 లక్షల లోపు రుణాలను ఉన్నప్పటికీ మాఫీ వర్తించక పోవటంతో సంబంధిత అధికారులను సంప్రదించారు. దీంతో వారికి రూ.2లక్షలపైన అప్పు ఉన్నట్టు తేలింది. పలువురు రైతులు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, గ్రామీణ బ్యాంకు, యూనియన్ బ్యాంకుల్లో మాత్రమే లోన్లు తీసుకొని ఉన్నారు. వారి పేర్ల మీద సహకార సంఘంలో కూడా లోన్లు ఉన్నట్లు తెలియడంతో వారు ఆందోళనకు గురయ్యారు. స్థానిక నాయకుల దృష్టికి తీసుకవచ్చి శనివారం సహకారం సంఘం కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. విషయం తెలుసుకున్న జిల్లా సహకారం సంఘం అధికారి రబ్బాని వచ్చి విచారణ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు విషయాలు ఆయన దృష్టికి వచ్చినప్పటికీ వాటిని దాటవేసే ప్రయత్నం చేయడంతో రైతులు ఆగ్రహించి అంతర్రాష్ట్ర రహదారిపై రాస్తారోకో చేపట్టారు. లోన్ల విషయంలో సమగ్ర విచారణ జరిపి సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ రాంమోహన్‌రావు, రెబ్బెన ఎస్సై చంద్రశేఖర్‌లు సంఘటన స్థలానికి వచ్చి రైతులతో మాట్లాడారు. విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఉన్నతాధికారులతో విచారణ జరిపించి రైతులందరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చి రాస్తారోకోను విరమింపజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సంతోష్, మాజీ సర్పంచ్ సోమశేఖర్, గంటుమేర, లావుడ్య రమేశ్, సుదర్శన్ గౌడ్, సొల్లు లక్ష్మి, శ్రీనివాస్‌పాల్గొన్నారు.

- చనిపోయిన వారి పేరిట రుణాలు

రెబ్బెనకు చెందిన కనక కొడియార్ పదేళ్ల క్రితం మృతి చెందగా, ఆయన గత సంవత్సరం రూ.60వేల రుణం తీసుకున్నట్టు రికార్డుల్లో ఉంది. నంబాలకు చెందిన పూదరి పాపయ్య 2017లో మృతి చెందగా, ఆయన గత ఏడాది 53వేల రుణం తీసుకున్నట్టు ఉంది. అలాగే సంజీవ్ జైశ్వాల్(నంబాల) పేరిట రూ.1.25లక్షలు, దందే శంకర్(రెబ్బెన) పేరిట రూ.75వేలు, రాపెల్లి శంకర్(రెబ్బెన) రూ.23వేల చొప్పున గత ఏడాది రుణాలు తీసుకున్నట్లు రికార్డుల్లో ఉంది.

- పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

రెబ్బెన సహకార సంఘంలో తమకు తెలియకుండానే సిబ్బంది తమ పేర్లపైన, తల్లిదండ్రుల పేర్లపైన రుణాలు తీసుకున్నారని, ఈ విషయంలో సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అక్రమంగా రుణాలు తీసుకున్న సిబ్బందిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సహకార సంఘం అధ్యక్షుడు సంజీవ్ కుమార్, ఉపాధ్యక్షుడు రంగుమహేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పెంచికలపేటలో బంద్ సంపూర్ణం

పెంచికలపేట, ఆగస్టు 17: బంగ్లాదేశ్‌లో హిందువులపై, ఆలయాలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూశనివారం బంద్ సంపూర్ణంగా జరిగింది. హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని హనుమాన్ విగ్రహం నుంచి మార్కెట్ ప్రధాన చౌరస్తా మీదుగా ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సత్యనారాయణ, రాజన్న, నాగన్న, మధుకర్, భుజంగరావు, పురుషోత్తం, భాస్కర్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో విలీనం చేయాలి

- మున్సిపల్ కమిషనర్‌కు స్థానికుల వినతి

ఆసిఫాబాద్, ఆగస్టు 17: ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సర్వే నంబరు 63, 64, 65లను విలీనం చేయాలని సదరు సర్వే నంబర్‌లో నివాసం ఉంటున్న ప్రజలు శనివారం మున్సిపల్ కమిషనర్ భుజంగరావుకు వినతి పత్రం అందజేశారు. ఆసిఫాబాద్‌ను మున్సిపాలిటీగా ప్రకటించిన ప్రభుత్వం గతంలోని గ్రామ పంచాయతీలో భాగమైన రాజంపేట ప్రాంతాన్ని గ్రామ పంచాయతీగా విభజించడం ద్వారా పట్టా భూముల్లో నివాసం ఉంటున్న ప్రజలు ఏజెన్సీ ప్రాంతమైన రాజంపేటలో కలప వద్దని అధికారులను కోరారు. ప్లేన్ ఏరియాలో నివాసం ఉంటున్న తమను ఏజెన్సీ గ్రామపంచాయతీలో విలీనం చేయవద్దని మున్సిపాలిటీ పరిధిలోకి తీసుకు రావాలని కోరారు. ఇటీవల జరిగిన మున్సిపల్,పంచాయతీ విభజనలో భాగంగా చేపట్టిన సర్వేలో సదరు సర్వే నంబర్లలో నివాసం ఉంటున్న వారి ఇంటి నంబరు మున్సిపాలిటీ పరిధిలో లేక పోవడంతో ఆందోళన చెందుతున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు గిరీష్, సతీష్, ప్రదీప్, ప్రహ్లాద్, వెంకటేష్‌గౌడ్, మహేష్‌గౌడ్, సంతోష్, గిరిగౌడ్, గోవింద్, నరేష్, వినాయక్, ఆశీష్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులను అరికట్టాలి

- ప్రజలను చైతన్యం చేయాలి
- కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

ఆసిఫాబాద్, ఆగస్టు 17: సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు అధికారులు సమన్వయంతో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని శనివారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఆర్డీవోలు లోకేశ్వర్‌రావు, సురేష్‌లతో కలిసి అన్ని మండలాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో విష జ్వరాలు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది తమ పరిధిలోని గ్రామాలను సందర్శించి ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి జ్వరంతో బాధపడుతున్న వారికి చికిత్సలు అందించాలని చెప్పారు. వ్యాధుల వ్యాప్తిని నియంత్రించి అదుపులోకి తీసుకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు పాటించాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు ఆకస్మిక తనిఖీలు చేపట్టి ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పర్యవేక్షించాలని, ఆదేశించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో తుకారాం, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా సంక్షేమాధికారి భాస్కర్, డీపీవో ఉమర్‌హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పనులను వేగవంతం చేయాలి

ఆసిఫాబాద్, ఆగస్టు 17:అంగన్‌వాడీ కేంద్రాల్లో చేపట్టిన పనులను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జిల్లా కేంద్రం లోని దస్నాపూర్, జన్కాపూర్ 3, 4 అంగన్‌వాడీ కేంద్రాల్లో చేపడుతున్న పనులను శనివారం ఆయన పరిశీలించారు. ఆయన వెంట జిల్లా సంక్షేమాధికారి భాస్కర్ తదితరులు ఉన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

ఆసిఫాబాద్, ఆగస్టు 17: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాలయాల్లో ఒకటి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న దివ్యాంగ విద్యార్థులు ఉపకార వేతనాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా సంక్షేమ శాఖాధికారి భాస్కర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాల కోసం ఈ నెల 31 లోగా, పోస్టు మెట్రిక్ ఉపకార వేతనాల కోసం అక్టోబరు 31 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

గుడుంబా స్వాధీనం

దహెగాం, ఆగస్టు 17: దహెగాం మండలం హత్తిని గ్రామానికి చెందిన రెడ్డి శ్రీనివాస్ వద్ద గుడుంబా స్వాధీన పర్చుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజు తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు శనివారం శ్రీనివాస్ ఇంటికి వెళ్లి సోదాలు నిర్వహించగా 200 లీటర్ల బెల్లం పానకం లభించడంతో ధ్వంసం చేసినట్లు తెలిపారు.

పాఠశాలలను పరిశీలించిన డీఈవో

చెన్నూరు, ఆగస్టు 17: మండలంలోని ఆస్నాదలోని జిల్లాపరిషత్ సెకండరీ పాఠశాలను శనివారం డీఈవో యాదయ్య పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం, ఉపాధ్యాయుల హాజరు శాతం పరిశీలించారు.

షీటీం సేవలపై అవగాహన

ఆసిఫాబాద్, ఆగస్టు 17: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థులకు షీటీం సేవలు, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం ఇన్‌చార్జి వెంకటేశ్వర్ మాట్లాడుతూ మహిళలు, పిల్లల రక్షణ కోసం షీ టీం, భద్రత, భరోసా సెంటర్లు పని చేస్తున్నాయన్నారు.





దహెగాం కస్తూర్బా ఆవరణలో పెరిగిన గడ్డి,పిచ్చి మొక్కలు

అక్రమాలపై విచారణ జరిపించాలి

- ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు

బెజ్జూరు, ఆగస్టు 17: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలై విచారణ జరిపించా లని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయం, ఏడీసీసీ బ్యాంకులను శనివారం సందర్శించారు. ప్రభుత్వం మంజూరు చేసిన రుణమాఫీ పథకాన్ని రైతులకు అందజేయాలని ఆదేశించారు. బెజ్జూరులో 1,155 మందికి మూడు విడుతలుగా రుణ మాఫీ మంజూరు చేస్తే ఇప్పటి వరకు కేవలం 150 మందికి రుణ మాఫీ అందజేసినట్లు తెలిపారు. బెజ్జూరు సహకార సంఘంలో జరిగిన అవినీతి అక్రమాలపై అదిలాబాద్ జిల్లా ఏడీసీసీ సీఈఓ శ్రీధర్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. సంఘం అవినీతి అక్రమాలపై విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై రాష్ట్ర కో ఆపరేటీవ్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఈవో సంజీవ్‌కుమార్, సిబ్బంది వెంకటేశ్వర్‌గౌడ్, సత్యనారాయణగౌడ్, నాయకులు మనోహర్‌గౌడ్, శంకర్, రామయ్య, శ్రీవర్ధన్, బాపు, బాలకృష్ణ, దిగంబర్ తదితరులు పాల్గొన్నారు.

'కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

బెజ్జూరు: మండల కేంద్రంలోని రైతు వేదికలో 57 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే హరీష్‌బాబు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో గౌరి వంకర్, డీటీ నాయక్, ఆర్‌ఐ సంతోష్, నాయకులు మనోహర్ గౌడ్, శంకర్, శ్రీవర్ధన్, వంకర్, బాలకృష్ణ, జావీద్ అలీ, హకీం, తిరుపతి, రాజారాం, దిగంబర్ పాల్గొన్నారు.

చింతలమానేపల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 46 మంది లబ్ధిదారులకు కలాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మునావర్ షరీఫ్, ఏపీఓ గోవర్ధన్, ఆర్‌ఐ విజయ్‌కుమార్, బీజేపీ నాయకులు శ్రీశైలం, తిరుపతిగౌడ్, తుకారాం, సునీల్ మండల్, నానాజీ, బాలాజీ, పవన్, మహేందర్‌గౌడ్, సుధా కర్, మోహన్, రమేష్, రాజన్న, పురుషోత్తంచారి, ఓం, కిష్టయ్య, జగదీష్, నవీన్, బి.నవీన్, సత్తెన్న, భీమేష్, మల్లేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది ర్యాలీ



కాగజ్‌నగర్ రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద నిరసన తెలుపుతున్న వైద్యులు

ఆసిఫాబాద్, ఆగస్టు 17: కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన హత్యాచారంపై శనివా రం జిల్లావ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు, మెడికోలు ఓపీ సేవలను నిలిపి వేసి ర్యాలీ నిర్వహించారు. వివేకానంద చౌక్, గాంధీ చౌక్, కుమరం భీంచౌక్ మీదు గా కలెక్టరేట్ నుంచి ఆస్పత్రి వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా డిప్యూటీ వైద్యాధికారి సిద్ధార్థ మాట్లాడుతూ నిందితుడిని కాపాడే ప్రయత్నం చేయకుండా వెంటనే ఉరి తీయాలని డిమాండ్ చేశారు. క్యాక్రమంలో వైద్యులు మహేష్, సత్యనారాయణ, శ్రీనివాస్, లోఖ్య, ఉషారాణి, అన్సారీ, ఆర్‌ఎంపీలు రమేష్, అజయ్‌కుమార్, నారాయణ,మధుకర్, శ్రీనివాస్, కేదారిగౌడ్, రవికాంత్, వెంకన్న, అశోక్, శ్రీనివాస్, భాస్కర్, పాలక్‌రావు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్: కాగజ్‌నగర్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్లు ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ డాక్టర్‌ను అతి దారుణంగా హత్యకు గురి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఐఎంఎ సెక్రటరీ డాక్టర్ సాయివివేక్ డాక్టర్లు రామాకాంత్, విద్యాసాగర్, హసీబ్‌హుల్ హక్, రాజ్ కుమార్, శ్రావణ్ కుమార్, జ్యోతి, స్రవంతి, నవ్యశ్రీ, ప్రవీన్, సరోజిని, బాను ప్రసాద్, కీర్తి, పవన్ ముందాడ, దశథరాం, సుందరం, రాజేందర్, హర్షవర్ధన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ర్యాలీకి ఆర్‌ఎంపీ, పీఎంపీలు మద్దతు తెలిపారు.

కాగజ్‌నగర్ టౌన్: పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొంగ సత్యనారాయణ వీరభద్రచారి, వెంకన్న, చెరాల శ్రీనివాస్, ముత్తు అశోక్, శ్రీను, వలపదాసు శ్రీదేవి, రాణి, మౌనిక, కిరణ్ బేబి తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్(టి): మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకు అత్యవసర సేవలు మినహా ఓపీ సేవలను నిలిపి వేస్తున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

పెంచికలపేట: మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకు అత్యవసర వైద్య సేవలు మినహా ఓపీ సేవలు నిలిపి వేస్తున్నట్లు ఆరోగ్య కేంద్రం సిబ్బంది తెలిపారు.

జైనూర్: కోల్‌కతాలో జరిగిన హత్యాచారానికి నిరసనగా జైనూరులో శనివారం ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రి సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. . ర్యాలీకి ఆదివాసీ జేఏసీ సంఘాల నాయకులు మద్దతు పలికారు. కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షుడు కనక యాదవ్‌రావ్, వైద్యాధికారి అశోక్, ప్రైవేట్ ఆసుపత్రి వైద్యాధికారి హైదర్. వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వసతి..అధోగతి

- సంక్షేమ హాస్టళ్లు.. సమస్యల లోగిళ్లు
- పరిసరాలు రోత.. దోమల మోత
- అరకొర గదులు.. చాలీచాలని మరుగుదొడ్లు
- చెడిపోయిన సోలార్ ప్లాంట్లు
- చన్నీటి స్నానాలతో విద్యార్థుల అవస్థలు

ఆంధ్రజ్యోతి విజిట్



సిరూర్-టిలో శిథిలావస్థకు చేరుకున్న బాలుర గురుకులం డైనింగ్ హాలు

పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు పాలకుల నిర్లక్ష్యంతో సంక్షామ గృహాలుగా మారుతున్నాయి. పర్య వేక్షణ లేక.. మెనూ అమలు కాక.. సౌకర్యాలకు నోచుకోక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు.

ఆసిఫాబాద్, ఆగస్టు 17: గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాలు విద్యార్థులు సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దేశంలోనే ఆదర్శంగా సంక్షేమ వసతి గృహాల్లో మెరుగైన వసతులు కల్పించామని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థుల కోసం గురుకులాలను, హాస్టళ్లను ఏర్పాటు చేసి సన్నబియ్యంతో కూడిన రుచిక రమైన భోజనం కల్పిస్తున్నామంటూ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది. క్షేత్రస్థాయిలో హాస్టళ్ల, వసతి గృహాల్లో పలు సమస్యలు విద్యార్థులను వెంటాడుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లాలోని గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల స్థితి గతులపై 'ఆంధ్రజ్యోతి' న్యూస్‌నెట్ వర్క్ హాస్టల్ విజిట్ చేపట్టింది. విద్యార్థులు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలు, స్థితిగతులు వెలుగులోకి వచ్చాయి.

జిల్లా వ్యాప్తంగా..

జిల్లా వ్యాప్తంగా ఐదు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు, ఐదు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, నాలుగు మహత్మ జ్యోతి బాపులే గురుకుల పాఠశాలలు, మూడు మైనార్టీ గురుకులాలు, ఒక అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల, 15 కస్తూర్బాగాంధీ పాఠశాలలు, రెండు ఆదర్శ పాఠశాలలు, 44 గిరిజన ఆశ్ర మ, ఆశ్రమోన్నత, ఉన్నత పాఠశాలలు మొత్తం 79 ఉండగా వివిధ సంక్షేమ శాఖల కింద వసతి గృహా లు కొనసాగుతున్నాయి. ఇందులో సుమారు 12వేల పైచిలుకు విద్యార్థులు వసతి గృహల్లో ఉంటూ విద్యనభ్యసిస్తున్నారు. జిల్లాలో గురుకులాలు, వసతి గృహల్లో విద్యార్థులకు సరైన వసతులు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత ప్రభుత్వం గురుకులాలను మంజూరు చేసినా సరిపడా భవనాలు నిర్మించకపోవడంతో నేటికి కొన్ని గురుకులాలు అద్దె భవనాల్లో అరకొర వసతుల మధ్య నెట్టుకు రావాల్సిన పరిస్థితి నెలకొంది.

ఉన్న సొంత భవనాల్లో కూడా సమస్యలు రాజ్యమేలుతున్నాయి. భవనాలు శిథిలావస్థకు చేరుకోవడం, గదులు సరిపోక పోవడంతో విద్యార్థుల అవస్థ లు అంత ఇంత కావు. ఇక మరుగుదొడ్లు, మూత్రశాలలు కూడా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా లేక పోవడం కొన్ని చోట్ల ఉపయోగంలో లేకపోవడం మరికొన్ని చోట్ల నిరుపయోగంగా శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులు ఒంటికి, రెంటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నవి కూడా నిర్వహణ లోపంతో కంపు కొడుతున్నాయి. గురుకులాలకు వసతి గృహలకు విద్యార్థులకు వేడి నీళ్లందించేందుకు మంజూరు చేసిన సోలార్ వాటర్ హీటర్లు చేడిపోయి మరమతులకు నోచు కోక నిరుపయోగంగా మారాయి. దీంతో విద్యార్థులు చన్నీటితోనే స్నానాలు చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయి.

హాస్టళ్లలోని పరిసరాలు పూర్తిగా గడ్డి, పిచ్చి మొక్కలతో ఏపుగా పెరిగి డ్రైనేజీలు సక్రమంగా లేకపోవడంతో మురుగునీరు ఆ పరిసరాల్లో నిలువ ఉండి కంపు కొడుతున్నాయి. దీంతో దోమలు పెరిగిపోయి విద్యార్థులు జ్వరాల బారిన పడు తున్నారు. జ్వరాలతో బాధపడుతున్న విద్యార్థులను సిక్ రూంలలో ఉంచి చికిత్స అందించి పరిస్థితి విషమిస్తే తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి వారికి అప్పగించి చేతులు దులుపు కుంటున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాల్సిన పాలు, గుడ్లు, చికెన్ కూడ అరకొరగా అందిస్తున్నారు. గదుల్లో విద్యుత్ దీపాలు, ఫ్యాన్లు లేకపోవడంతో చీకటి గదుల్లో బిక్కు బిక్కు మంటూ ఉండాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయి. చీకట్లో దోమలు ఒక వైపు ఎలుకలు మరో వైపు ఇబ్బందులకు గురి చేస్తున్నాయని విద్యార్థులు వాపోతున్నారు.

సరిపడా గదులు లేక..

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గురుకులాలు, వసతిగృహాలలో సరిపడా గదులు, బాత్ రూంలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఉన్న బాత్ రూంలు నిర్వహణ సరిగ్గా లేక పోవడంతో కంపుకొడుతున్నాయి. కాగజ్‌నగర్ బీసీ వసతి గృహంలో పైకప్పు రేకులకు రంధ్రాలు పడడంతో వర్షం కురుస్తే గదులలోకి వర్షపు నీరు చేరి విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. బెజ్జూర్ మండలంలోని ఆశ్రమ పాఠశాలలలో సోలార్ వాటర్‌హీటర్లు పనిచేయక పోవడంతో విద్యార్థులు చన్నిటితోనే స్నానాలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. మినరల్ వాటర్ ప్లాంటు చేడిపోవడంతో తాగునీటికి ఇబ్బందులు పడు తున్నారు. పరిసరాలు మురుగు నీటితో నిండి పోయి దుర్గంధంగా మారడంతో దోమలు పెరిగి పోయి విద్యార్థులు జ్వరాల బారిన పడుతున్నారు. రెబ్బెన మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యుత్ బోరు చెడిపోయింది. ఫ్యాన్లు, లైట్లు పని చేయడం లేదు. పరిసరాలు కంపుకొడుతున్నాయి.

జైనూర్ మండలంలోని వసతి గృహలలో పారిశుధ్యం పూర్తిగా లోపించడంతో విద్యార్థులు జ్వరాల బారిన పడుతున్నారు. సిర్పూర్-టిలో గురుకుల బాలుర పాఠశాల శిథిలావస్థకు చేరుకుంది. దహెగాంలో మెను ప్రకారం విద్యార్థులకు పాలు, రాగి జావ అందించడంలేదు. బాత్‌రూంలు, మరుగుదొడ్లు దూరంగా ఉండడంతో రాత్రి వేళల్లో విద్యార్థులు టార్చిలైట్లు పట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. కౌటాల, పెంచికలపేట, చింతలమానేపల్లి మండలాల్లో బాత్ రూంలు సరిగ్గా లేవు. ఉన్నా నిరుపయోగంగా ఉండడంతో విద్యార్థులు ఆరుబయట స్నానాలు చేస్తున్నారు.

తిర్యాణిలో వంట వండడానికి ఏర్పాటు చేసిన ఆవిరి యంత్రాలు పనిచేయడంలేదు. ఇలా జిల్లాలోని అన్ని ప్రభుత్వ గురుకులాలు, వసతి గృహాలలో నెలకొన్న సమస్యలతో విద్యార్థులు కాలం గడుపుతున్నారు. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి గురుకులాలు, వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి విద్యార్థులు ఆరోగ్యమైన ప్రశాంత వాతావరణంలో విద్యనభ్యసించే విధంగా చూడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.



దోమలు విపరీతం..

అడె పల్లవి, 9వ తరగతి, క్రీడా పాఠశాల, ఆసిఫాబాద్

వసతి గృహంలో దోమలు విపరీతంగా ఉన్నాయి. రాత్రివేళ పడుకున్న సమయంలో ఎలుకలు కూడ వచ్చి కాళ్లను కొరుకుతున్నాయి. సరిపడా బాత్ రూంలు లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. దోమలు రా కుండా కిటికిలకు జాలీలను ఏర్పాటు చేయాలి. మెనూ ప్రకారం భోజనం పెట్టడంలేదు. పెట్టిన భోజనం కూడా రుచిగా ఉండడం లేదు.



బాత్ రూంలు సరిపడా లేవు..

సొంగ్డె అరవింద్, పదో తరగతి, ఆశ్రమ బాలుర పాఠశాల, ఆసిఫాబాద్

సరిపడా బాత్ రూంలు లేక రోజు ఇబ్బంది పడుతున్నాం. వసతి గృహంలో 200 మందిగా విద్యార్థులు ఉన్నారు. కేవలం నాలుగు బా త్‌రూంలే ఉన్నాయి. వేరే చోట బాత్ రూంలను నిర్మించిన అవి వినియోగంలోకి తీసుకు రావడం లేదు. దీంతో ప్రతిరోజు కాలకృత్యాలు తీర్చుకు నేందుకు గంటల కొద్ది వేచి చుడాల్సి వస్తోంది. కొన్ని గదులలో ఫ్యాన్లు సైతం పని చేయడం లేదు.







ఆసిఫాబాద్, బెజ్జూరులో అపరిశుభ్రంగా ఉన్న మరుగుదొడ్లు, తిర్యాణిలో నిరుపయోగంగా ఉన్న వంట ఆవిరి యంత్రాలు

పోడు భూముల సమస్య పరిష్కారానికి చర్యలు

ఆసిఫాబాద్, ఆగస్టు 17: పోడు భూముల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి అనసూయ, అటవీశాఖ ముఖ్య కార్యదర్శి, ఉన్నతాధికారులతో కలిసి శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, అదనపు కలెక్టర్‌లు, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోడు భూముల సమస్య పరిష్కరించి అర్హులైన గిరిజనులకు హక్కులు కల్పించేందుకు విధి విధానాలు రూపకల్పన చేయాలన్నారు. పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారిని గుర్తించాలని చెప్పారు. భూముల విషయంలో ఏమైనా వివాదాలు ఉన్నట్లయితే క్షేత్ర స్థాయిలో వాటిని పరిశీలించాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని వీసీ హాల్ నుంచి కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఆర్డీవోలు లోకేశ్వర్, సురేష్‌లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జి ల్లాలో పోడు భూముల సమస్య శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వ నిబం ధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోడు భూముల పట్టా కోసం గతంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులు ఉన్నట్లయితే క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారుల సమన్వయంతో పరిశీలిస్తామని చెప్పారు. సమగ్ర విచారణ జరిపి కమిటీల ద్వారా సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. సమావేశంలో జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

- స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి

ఆసిఫాబాద్: స్పష్టమైన జాబితా రూపొందించే విదంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సి సుదర్శన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ నుంచి ఓటరు జాబితాపై ఇంటింటా సర్వే నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారం అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్‌లు, అదనపు కలెక్టర్‌లు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందంచేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఈ నెల 20 నుంచి 28 వరకు ప్రీ రివిజన్ యాక్టివిటీస్, 29 నుంచి రివిజన్ యాక్టివిటీస్ నిర్వహించాలని చెప్పారు. మొదటి 30 రోజులలో ఇంటింట సర్వే నిర్వహించి 18 సంవత్సరాల నిండిన వారినిజాబితాలో నమోదుచేయడంతో పాటు ఒకే కుటుంబానికి చెందన వారందరు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్‌దీపక్ తివారి, ఆర్డీవోలు లోకేశ్వర్‌రావు, సురేష్‌లతో కలిసి మాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎమ్మెల్యే కోవ లక్ష్మి

బదిలీపై వెళుతున్న మేనేజర్‌కు సన్మానం

రెబ్బెన, ఆగస్టు 17: ఖైరిగూడ ఓపెన్‌కాస్టులో మేనేజర్‌గా పని చేసి బదిలీపై వెళుతున్న ప్రవీణ్ పాంటింగ్‌ను కాలరీఎస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. మారం శ్రీనివాస్ మాట్లాడుతూ ఖైరిగూడ ఓసీ ఉత్పత్తిలో ముందువరుస ఉంచి రక్షణతో కూడిన ఉత్పత్తి చేసిన ఘనత మేనేజర్ పాంటింగ్‌కే దక్కుతుందని అభినందించారు. కార్యక్రమంలో శేషు, కిరణ్, మీన చంద్ర శేఖర్, దేవర కొండ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రీడింగ్ కార్నర్ ఏర్పాటు చేయాలి

రెబ్బెన, ఆగస్టు 17: ప్రతి ఇంట్లో రీడింగ్ కార్నర్ ఏర్పాటు చేయాలని ప్రధానోపాధ్యాయుడు కోల మహేష్ అన్నారు. మన్నెగూడలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులు విధిగా ఇంట్లో పిల్లల కోసం రీడింగ్ కార్నర్ ఏర్పాటు చేయడం ద్వారా చదువులో ముందుకు వెళతారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్సిల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పోషకులు పాల్గొన్నారు.

సీఎంపీఎఫ్ రికార్డుల పరిశీలన

రెబ్బెన, ఆగస్టు 17: బెల్లంపల్లి ఏరియాలో సీఎంపీఎఫ్ ఎన్‌ఫోర్సుమెంటు అధికారి చిరంజీవి బెల్లంపల్లి ఏరియాలో శనివారం పర్యటించి ఖైరిగూడ ఓసీ వద్ద ఒప్పంద ఉద్యోగుల రికార్డులను పరిశీలించారు. ఉద్యోగుల సీఎంపీఎఫ్ ఖాతాల్లో ఉండే డబ్బుల వివరాలను సులువుగా తెలుసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, డీవైపీఎం వేణు, సీనియర్ పర్సనల్ అధికారి ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైగా కమలాకర్ బాధ్యతల స్వీకరణ

సిర్పూర్(టి), ఆగస్టు 17: సిర్పూర్(టి) ఎస్సైగా ఎం కమలాకర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎస్సై దీకొండ రమేష్ కాగజ్‌నగర్ టౌన్‌కు బదిలీ కాగా రామగుండంలో విధులు నిర్వహిస్తున్న కమలాకర్ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు.

ఎంఈవోకు సన్మానం

కౌటాల, ఆగస్టు 17: కౌటాల ఎంఈవో సోమయ్య బదిలీపై వెళ్తుండడంతో శనివారం పీఆర్టీయూ నాయకులు ఘనంగా సన్మానించారు. అలాగే నూతన ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన తోట రమేశ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ నాయకులు శ్రీనివాసరావు, హనుమంతు, రాకేష్, ఎంఎల్ రాజు, రమేష్, యూఎన్ చారి, ప్రధానోపాధ్యా యులు అరుణ్‌కుమార్, జయరాజు, నారాయణసింగ్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్(టి)లో కొవ్వొత్తుల ర్యాలీ

సిర్పూర్(టి), ఆగస్టు 17: బంగ్లాదేశ్‌లో హిందువులపై, ఆలయాలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ బీజేపీ, భజరంగ్‌దళ్, హిందూ సంఘాల ఆధ్వర్యంలో శనివారం రాత్రి సిర్పూర్(టి) మండల కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. గోవిందాపూర్‌లోని శివాజీ విగ్రహం నుంచి డౌనల్ ఏరియా మీదుగా బస్టాండు వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు అశోక్, సాయి,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు ఇన్సెంటివ్ ఇవ్వాలి



కార్మికులతో మాట్లాడుతున్న నాయకులు

శ్రీరాంపూర్, ఆగస్టు 17: కార్మికులకు ఇన్సెంటివ్ ఇవ్వాలని ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె. బాజీసైదా డిమాండ్ చేశారు. ఆర్‌కే-6 గనిని శనివారం వారు సందర్శించి కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు. యాజమాన్యం నిర్దేశించిన ఉత్పత్తి సాధించినా ఇన్సెంటివ్ ఇవ్వకపోవడం సరికాదన్నారు. ఇటీవల యాజమాన్యం ఎంప్లాయ్ పోర్టల్‌ను అందుబాటులో ఉంచిందని, ఎంప్లాయీ కోడ్, మొబైల్ నెంబర్ ఓటిపి ద్వారా లాగిన్ అయ్యి, తమ వివరాలను సరిచూసుకోవాలని సూచించారు. ఏవైనా పొరపాట్లు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కో రారు. వారు వెంటనే సరిచేసి కార్మికులకు న్యాయం చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో పిట్ కార్యదర్శి సంఘం సదానందం, సంయుక్త కార్యదర్శి కారు కూరి నగేష్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్, నాయకులు పాల్గొన్నారు.

టోల్ ఫ్రీ నంబర్ ప్రవేశపెట్టాలి

శ్రీరాంపూర్, ఆగస్టు 17: ఉద్యోగుల ఈపీఆర్(ఎంప్లాయీ పర్సనల్ రికార్డ్)ను ఆన్‌లైన్ చేసిన యాజమాన్యం వారి కోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నంబర్ ప్రవేశపెట్టాలని టీబీజీకెఎస్ ప్రధాన కార్యదర్శి కె సురేందర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. సైబర్ నేరగాళ్ల మోసం నుంచి ఉద్యోగులను రక్షించేందుకు టోల్ ఫ్రీ నంబర్ అవసరమని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

శ్రీరాంపూర్, ఆగస్టు 17: మందమర్రిలోని 132/33 కెవి సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు శ్రీరాంపూర్‌లోని అన్ని సింగరేణి కాలనీలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగు తుందని శ్రీరాంపూర్ ఏరియా డిజిఎం(పర్సనల్) పి అరవిందరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి ఉద్యోగులు సహకరించాలని ఆయన కోరారు.

ఎస్ఎస్ఎఫ్ చెక్కు అందజేత

శ్రీరాంపూర్, ఆగస్టు 17: ఎస్ఆర్‌పీ-3 గనిలో పనిచేస్తూ అనారోగ్య కారణాలతో మృతి చెందిన ఇప్ప రాజం కుటుంబానికి సామాజిక సంక్షేమ నిధి(ఎస్ఎస్ఎఫ్) కింద 62 వేల 250 రూపాయలను ఉద్యోగుల నుంచి రికవరీ చేశారు. ఆ మొత్తాన్ని మేనేజర్ జి శ్రీధర్ చేతుల మీదుగా మృతుడి కుటుంబానికి శనివారం గని ఆవరణలో అందించారు. కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సంక్షేమాధికారి గౌస్ పాష, పిట్ కార్యదర్శి మురళీ చౌదరి, అధికారులు రామకృష్ణ, పూర్ణచం దర్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌ను కలిసిన జీఎం దేవేందర్

మందమర్రి టౌన్, ఆగస్టు 17: మందమర్రి జీఎం దేవేందర్ శనివారం కలెక్టర్ కుమార్ దీపక్‌ను మంచిర్యాలలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఏరియాలోని గనుల విస్తరణకు సంబంధించి, పర్యావరణ అనుమతులు, బొగ్గు ఉత్పత్తి గురించి వివరించారు. బొగ్గు ఉత్పత్తిపై ఆధారపడ్డ సంస్థల గురించి ఆయన చర్చించారు.

● మందమర్రి జీఎం దేవేందర్ శనివారం బెల్లంపల్లి ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామిని మంచిర్యాలలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన జీఎంగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ఎమ్మెల్యేను కలిసి బెల్లంపల్లి ఏరియా అభివృద్ధిపై చర్చించారు.



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న జీఎం